ఆంధ్రప్రభ

# మహిళ



మాట్లాడుతున్న సుజనదోరతి

మధిర / మధిర టౌన్, మార్చి 7 (ప్రభ న్యూస్): మహిళలు మహారాణులని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సుజన డోరతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలను నిర్వహిం చారు. అదే విధంగా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కూడా వివిధ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో ముఖ్య అతిథిగా హాజరైన సుజన డోరతిని ఘనంగా సన్మానించారు. సుజనడోరతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధా న్యతను, స్త్రీ విద్య ఆవశ్యకతను వివరించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ ఎల్ ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ కె. రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. సుజాత, అర్థశాస్త్రం అధ్యాపకురాలు జి. అరుణ, కె.వీరన్న, శ్రీనివాసరావు, అఫ్రోజ్, పుణ్యవతి, నాగలక్ష్మి అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.